సాక్షి వికారాబాద్

ఆదివారం । 18 । ఆగస్టు । 2024



తండ్రిపై 70.. కొడుకుపై..

తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలో చోరీలకు పాల్పడుతున్న శికారీ గ్యాంగ్‌కు చెందిన ముగ్గుర్ని అరెస్టు చేశారు. 8లో▸



ప్రజా సంక్షేమమే లక్ష్యం

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. 9లో▸

అనంతగిరి: వికారాబాద్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల భారీ ర్యాలీ, ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది





ఓపీ ఆపి..

కోల్‌కతాలో యువ పీజీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ శనివారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిపివేశారు. వైద్యులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి.. ప్లకార్డులు చేతపట్టుకుని పెద్ద ఎత్తున ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు. కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని నినదించారు.



తాండూరులో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

న్యూస్‌రీల్

అటవీ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించండి



తాండూరు: పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం మంత్రులు కొండా సురేఖ, సీతక్క శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని తన నివాసంలో స్మార్ట్ ఫోన్ ద్వారా వీసీలో పాల్గొన్న ఆయన తెలంగాణ – కర్ణాటక సరిహద్దులో ఫారెస్ట్ భూముల వివాదాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మైల్వార్, ఇస్మాయిల్‌పూర్ అటవీ ప్రాంతంలో ఇరు రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు.

దరఖాస్తుల పరిశీలన పూర్తి



ఇన్‌స్ట్రక్టర్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులు

బొంరాస్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు చేపట్టిన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. శనివారం కొడంగల్‌లోని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సమక్షంలో దరఖాస్తులను పరిశీలించారు. మూడురోజులుగా ఈ ప్రక్రియ సాగుతోంది. బొంరాస్‌పేట, దుద్యాలలో 11 మంది ఇన్‌స్ట్రక్టర్లకు గాను 120 దరఖాస్తులు వచ్చాయి. కొడంగల్‌లో 11 పోస్టులకు గాను 108 దరఖాస్తులు, దౌల్తాబాద్ మండలంలో 21కి గాను 96 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 20న నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

శనైశ్చర స్వామి సన్నిధిలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్



పూజలో పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు తదితరులు

మోమిన్‌పేట: మండలంలోని ఏన్కతల శనైశ్చర స్వామిని శనివారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ దర్శించుకున్నారు. స్వామి వారికి నువ్వుల నూనె, నల్లని దుస్తులతో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయ ఈఓ నరేందర్ దగ్గరుండి పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఆయన వెంట తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

డైట్‌లో తాత్కాలిక పద్ధతిన పోస్టుల భర్తీ

అనంతగిరి: వికారాబాద్‌లోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న 9 అధ్యాపక పోస్టులను తాత్కాలిక పద్ధతిన భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రామాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. బయోడేటా, ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను ఈ నెల 21వ తేదీలోగా డైట్ కళాశాలలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9441071533లో సంప్రదించాలని సూచించారు.

నో ట్రాక్ ఆఫీస్



అద్దె భవనంలో వికారాబాద్ ఆర్టీఏ కార్యాలయం

ఆర్టీఏ కార్యాలయానికి సొంత భవనం, టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ కరువు

- ఇలా వెళ్లి.. అలా వస్తే టెస్ట్ పాస్
- ఏడేళ్లుగా స్థలం కేటాయించని వైనం
- కార్యాలయం, ట్రాక్‌కు 13 ఎకరాలు అవసరం
- జిల్లాలో వాహనాల సంఖ్య 1.2లక్షలు
- ఏటా పన్నుల రూపంలో వచ్చే ఆదాయం రూ.50 కోట్లు

వికారాబాద్: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చర్యలు.. ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి.. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తాం.. పోలీసులు, ఆర్టీఏ అధికారులు తరచూ చెప్పే మాటలు.. ఒక వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే సదరు వ్యక్తి వాహనం నడిపే తీరును ఆర్టీఏ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. డ్రైవింగ్ టెస్ట్ పెట్టి ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా వాహనం నడిపితేనే లైసెన్సు మంజూరు చేస్తారు. ఇందుకు టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ ఉండాల్సిందే.. కానీ వికారాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయానికి డ్రైవింగ్ ట్రాక్ లేకపోవడంతో నామమాత్రంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా వెళ్లి ఇలా వస్తే చాలు.. డ్రైవింగ్ టెస్ట్ పాస్ చేస్తున్నారు. ఆర్టీఏ కార్యాలయానికి ఏటా ఆదాయం బాగానే ఉన్నా సొంత భవనం, ట్రాక్‌కు నోచుకోవడం లేదు.

ఏడేళ్లు గడిచినా..

జిల్లాల పునర్విభజన తరువాత వికారాబాద్‌లో ఆర్టీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఏడేళ్లు గడిచినా సొంత భవనానికి నోచుకోలేదు. ఇప్పటి వరకు స్థలం కూడా కేటాయించలేదు. దీంతో అరకొర సౌకర్యాలతో శివారెడ్డిపేట్‌లోని అద్దె భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. టెస్ట్ డ్రైవింగ్‌కు ట్రాక్ లేకపోవడంతో ఓపెన్ ప్లేస్‌లో పరీక్షలు చేపడుతున్నారు. గతంలో పరిగిలో మాత్రమే ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత వికారాబాద్‌లో ఆఫీసును ఏర్పాటు చేశారు. పరిగిలో యూనిట్ కార్యాలయం, తాండూరులో ఎంవీఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. పరిగిలో మాత్రమే సొంత భవనం ఉంది. మిగిలిన రెండు చోట్ల అద్దె భవనాల్లో ఆఫీసులు నెట్టుకొస్తున్నారు.

ఆదాయం ఘనం

జిల్లాలో 1.2లక్షల వాహనాలు ఉన్నాయి. 38,903 ఆటోలు, 38,482 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. వీటి ద్వారా ఏటా సగటున రూ.40 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. పెట్టుకున్న టార్గెట్ కంటే ఆరు న ఉంచి ఏడు రెట్ల ఆదాయం అధికంగా వస్తోంది. అయినా ఆర్టీఏ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

నామమాత్రంగా టెస్ట్‌లు

జిల్లాలో పరిగిలో మాత్రమే టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ ఉంది. వికారాబాద్, తాండూరు ప్రాంతాల్లో ఓపెన్ ప్లేస్‌లలో టెస్ట్ నిర్వహించి లైసెన్సులు మంజూరు చేస్తున్నారు. ఇలా చేయడం ద్వారా నామమాత్రం డ్రైవింగ్ వచ్చిన వారు కూడా రోడ్లపైకి వచ్చేస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదు. జిల్లా కేంద్రంలో ఆర్టీఏ కార్యాలయం, టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ కోసం 13 ఎకరాల స్థలం అవసరమని ఆ శాఖ అధికారులు అంటున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు మూడెకరాల స్థలం చూపించి చేతులు దులుపుకున్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రెపల్లి శివారులో 160 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ శాఖ ఆర్టీఏ కార్యాలయానికి 13 ఎకరాల భూమి కేటాయించలేకపోయింది.

పలుసార్లు ప్రతిపాదనలు



వికారాబాద్‌లో డీటీఓ కార్యాలయం, టెస్టు డ్రైవింగ్ ట్రాక్ కోసం 13ఎకరాల స్థలం అవసరం. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల లోపు దూరం ఉంటే బాగుంటుంది. ఈ విషయాన్ని పలుమార్లు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఒకటి రెండు చోట్ల స్థలం చూపించారు. 13 ఎకరాలకు గాను రెండు మూడెకరాలే చూపించారు. మరోచోట కావాల్సినంత స్థలం ఉన్నా అది జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ ట్రాక్ ఏర్పాటు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. అనువైన స్థలం లేకపోవడంతోనే ప్రతిపాదనలు కూడా పంపడం లేదు.

– వెంకట్‌రెడ్డి, డీటీఓ, వికారాబాద్

వసతులు కల్పించండి

కలెక్టర్ ప్రతీక్‌జైన్

అనంతగిరి: గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతు ల కల్పనకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. శనివారం గురుకుల పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్లు ఉండేలా చూడాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు ఉండాలని అన్నారు. నిధులు ఉన్నందున మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మంచాల ఏర్పాటు చేయాలన్నారు. గదుల్లోకి గాలి, వెలుతురు వచ్చేలా కిటికీలు ఉండాలని, వాటికి జాలీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత ఫొటోలు తీసి పంపాలన్నారు. మేజర్ పనులు ఉంటే ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ బాబు శ్రీనివాస్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఆరోగ్య విషయంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైతే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం పొందాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సమస్యలు ఎదురైతే వాట్సాప్ నంబర్ 7780478817కు మెసైజ్ పంపాలని,సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకునేందుకు మా బృందం అందుబాటులో ఉండి సహాయ పడుతుందని కలెక్టర్ తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, పాల్గొన్న అధికారులు, ప్రిన్సిపాళ్లు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వంలో.. హత్యారాజకీయాలు పెరిగాయి

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్

పూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వంలో హత్యారాజకీయాలు పేట్రేగి పోయాయని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలోని మన్నేగుడలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్కేపల్లిలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని బీజేపీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ గ్రామస్తులతో కలిసి తహసీల్దార్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్‌పై హత్యాప్రయత్నం జరిగిందన్నారు. పోలీసుల సమక్షంలో గన్‌తో చంపుతామని బెదిరించడం దారుణమన్నారు. చన్గోముల్ పోలీసులు కాంగ్రెస్ నాయకులకు తొత్తుగా మారారని విమర్శించారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో సినిమా సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్ పటేల్, దామగుండం సత్యానందస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, రాముయాదవ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్రనరసింహ, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా నాయకులు అనీల్, రాజు, రాఘవేందర్‌రెడ్డి, యూసుఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు





గోమాతకు అంత్యక్రియలు, ఖననం చేసిన అనంతరం దాని మట్టి ప్రతిమ పెట్టి పూజిస్తున్న రైతు కుటుంబ సభ్యులు

బషీరాబాద్: 'ఆవు అమ్మ వంటిది'.. అనే సామెత గోమాత గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అలాంటి తమ ఇంటి ఆవు మృతి చెందడాన్ని తట్టుకోలేక కన్నీటి పర్యంతమైన ఓ కుటుంబం గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించిన ఘటన బషీరాబాద్ మండలం మంతట్టిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన తలారి సురేశ్, శ్రీదేవి దంపతులకు పశుపోషణ అంటే ప్రాణం. ప్రస్తుతం వీరు ఐదు ఆవులు, ఎనిమిది గేదెలను సాకుతున్నారు. పదేళ్లుగా తమ ఇంటి గోమాతగా ఉంటున్న ఓ ఆవు అనారోగ్యం బారిన పడి మరణించింది. మూడు ఈతలు ఈనిన ఈ ఆవు పాలు తాగే.. తమ పిల్లలు పెరిగారని కంటతడి పెట్టుకున్న సురేశ్ దంపతులు.. గోవుపై పడి రోదించడం చూపరులను కలిచివేసింది. అనంతరం ఆవు కళేబరానికి వేడి నీళ్లతో స్నానం చేయించి, తెల్లని వస్త్రాన్ని కప్పి.. పసుపు, కుంకుమ చల్లి.. ట్రాక్టర్‌లో తీసుకెళ్లి, వ్యవసాయ పొలం వద్ద ఖననం చేశారు.

బైపాస్ రోడ్డు పనులు షురూ..

- పట్టణ శివారులో రెండు చోట్ల ఫ్లై ఓవర్లు
- కొడంగల్ చుట్టూ అర్ధ వలయాకారం



ఫ్లై ఓవర్ కోసం నిర్మించిన కల్వర్టు

కొడంగల్: పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసే విధంగా రూపకల్పన చేశారు. కొడంగల్ చుట్టూ బైపాస్ నిర్మాణం అర్ధ వలయాకారంగా ఉంటుంది. రెండు చోట్ల ఫ్లై ఓవర్లు నిర్మించే అవకాశం ఉంది. కొడంగల్ నుంచి నాస్కన్ పల్లి వెళ్లే దారిలో జాతర స్థలం సమీపంలో ఒకచోట, కొడంగల్ – పరిగి జాతీయ రహదారిపై ఒకచోట ఫ్లై ఓవర్లు నిర్మిస్తారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ రోడ్డు నుంచి బైపాస్ పనులను ప్రారంభించారు. భూమి పోతున్న రైతులకు నష్టపరిహారం అందకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. తమకు పరిహారం చెల్లించిన తర్వాతే పనులను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

167 ఎన్‌హెచ్‌గా నామకరణం

మహబూబ్‌నగర్ – చించోలి అంతర్రాష్ట్ర రహదారిని కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారిగా మార్చింది. 167 ఎన్‌హెచ్‌గా నామకరణం చేశారు. రోడ్డు విస్తరణ పనుల కోసం తొలి విడతలో రూ.704 కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా అధికార యంత్రాంగంలో చలనం లేదని బాధితులు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు, హైదరాబాద్ – ముంబై వెళ్లే రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూరు నుంచి కొడంగల్, తాండూరు, చించోలి మీదుగా కర్ణాటక రాష్ట్రం మన్నెకెల్లి వరకు జాతీయ రహదారి ఏర్పాటు చేస్తారు. మన్నాకెల్లి దగ్గర ముంబై జాతీయ రహదారితో కలుస్తుంది. మొత్తం 150 కిలోమీటర్ల పొడవు గల ఈ నేషనల్ హైవే వికారాబాద్ జిల్లాలో 45 కిలోమీటర్లు ఉంటుంది. త్వరితగతిన పనులు పూర్తి చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సాక్షి వికారాబాద్

ఆదివారం । 18 । ఆగస్టు । 2024



తండ్రిపై 70.. కొడుకుపై..

తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలో చోరీలకు పాల్పడుతున్న శికారీ గ్యాంగ్‌కు చెందిన ముగ్గుర్ని అరెస్టు చేశారు. 8లో▸



ప్రజా సంక్షేమమే లక్ష్యం

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. 9లో▸

అనంతగిరి: వికారాబాద్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల భారీ ర్యాలీ, ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది







ఓపీ ఆపి..

కోల్‌కతాలో యువ పీజీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ శనివారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిపివేశారు. వైద్యులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి.. ప్లకార్డులు చేతపట్టుకుని పెద్ద ఎత్తున ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు. కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని నినదించారు.

తాండూరులో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

న్యూస్‌రీల్

అటవీ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించండి



తాండూరు: పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం మంత్రులు కొండా సురేఖ, సీతక్క శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని తన నివాసంలో స్మార్ట్ ఫోన్ ద్వారా వీసీలో పాల్గొన్న ఆయన తెలంగాణ – కర్ణాటక సరిహద్దులో ఫారెస్ట్ భూముల వివాదాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మైల్వార్, ఇస్మాయిల్‌పూర్ అటవీ ప్రాంతంలో ఇరు రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు.

దరఖాస్తుల పరిశీలన పూర్తి



ఇన్‌స్ట్రక్టర్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులు

బొంరాస్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు చేపట్టిన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. శనివారం కొడంగల్‌లోని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సమక్షంలో దరఖాస్తులను పరిశీలించారు. మూడురోజులుగా ఈ ప్రక్రియ సాగుతోంది. బొంరాస్‌పేట, దుద్యాలలో 11 మంది ఇన్‌స్ట్రక్టర్లకు గాను 120 దరఖాస్తులు వచ్చాయి. కొడంగల్‌లో 11 పోస్టులకు గాను 108 దరఖాస్తులు, దౌల్తాబాద్ మండలంలో 21కి గాను 96 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 20న నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

శనైశ్చర స్వామి సన్నిధిలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్



పూజలో పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు తదితరులు

మోమిన్‌పేట: మండలంలోని ఏన్కతల శనైశ్చర స్వామిని శనివారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ దర్శించుకున్నారు. స్వామి వారికి నువ్వుల నూనె, నల్లని దుస్తులతో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయ ఈఓ నరేందర్ దగ్గరుండి పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఆయన వెంట తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

డైట్‌లో తాత్కాలిక పద్ధతిన పోస్టుల భర్తీ

అనంతగిరి: వికారాబాద్‌లోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న 9 అధ్యాపక పోస్టులను తాత్కాలిక పద్ధతిన భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రామాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. బయోడేటా, ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను ఈ నెల 21వ తేదీలోగా డైట్ కళాశాలలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9441071533లో సంప్రదించాలని సూచించారు.

నో ట్రాక్ ఆఫీస్

ఆర్టీఏ కార్యాలయానికి సొంత భవనం, టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ కరువు

- ఇలా వెళ్లి.. అలా వస్తే టెస్ట్ పాస్
- ఏడేళ్లుగా స్థలం కేటాయించని వైనం
- కార్యాలయం, ట్రాక్‌కు 13 ఎకరాలు అవసరం
- జిల్లాలో వాహనాల సంఖ్య 1.2లక్షలు
- ఏటా పన్నుల రూపంలో వచ్చే ఆదాయం రూ.50 కోట్లు



అద్దె భవనంలో వికారాబాద్ ఆర్టీఏ కార్యాలయం

వికారాబాద్: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చర్యలు.. ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి.. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తాం.. పోలీసులు, ఆర్టీఏ అధికారులు తరచూ చెప్పే మాటలు.. ఒక వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే సదరు వ్యక్తి వాహనం నడిపే తీరును ఆర్టీఏ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. డ్రైవింగ్ టెస్ట్ పెట్టి ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా వాహనం నడిపితేనే లైసెన్సు మంజూరు చేస్తారు. ఇందుకు టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ ఉండాల్సిందే.. కానీ వికారాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయానికి డ్రైవింగ్ ట్రాక్ లేకపోవడంతో నామమాత్రంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా వెళ్లి ఇలా వస్తే చాలు.. డ్రైవింగ్ టెస్ట్ పాస్ చేస్తున్నారు. ఆర్టీఏ కార్యాలయానికి ఏటా ఆదాయం బాగానే ఉన్నా సొంత భవనం, ట్రాక్‌కు నోచుకోవడం లేదు.

ఏడేళ్లు గడిచినా..

జిల్లాల పునర్విభజన తరువాత వికారాబాద్‌లో ఆర్టీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఏడేళ్లు గడిచినా సొంత భవనానికి నోచుకోలేదు. ఇప్పటి వరకు స్థలం కూడా కేటాయించలేదు. దీంతో అరకొర సౌకర్యాలతో శివారెడ్డిపేట్‌లోని అద్దె భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. టెస్ట్ డ్రైవింగ్‌కు ట్రాక్ లేకపోవడంతో ఓపెన్ ప్లేస్‌లో పరీక్షలు చేపడుతున్నారు. గతంలో పరిగిలో మాత్రమే ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత వికారాబాద్‌లో ఆఫీసును ఏర్పాటు చేశారు. పరిగిలో యూనిట్ కార్యాలయం, తాండూరులో ఎంవీఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. పరిగిలో మాత్రమే సొంత భవనం ఉంది. మిగిలిన రెండు చోట్ల అద్దె భవనాల్లో ఆఫీసులు నెట్టుకొస్తున్నారు.

ఆదాయం ఘనం

జిల్లాలో 1.2లక్షల వాహనాలు ఉన్నాయి. 38,903 ఆటోలు, 38,482 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. వీటి ద్వారా ఏటా సగటున రూ.40 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. పెట్టుకున్న టార్గెట్ కంటే ఆరు న ఉంచి ఏడు రెట్ల ఆదాయం అధికంగా వస్తోంది. అయినా ఆర్టీఏ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

నామమాత్రంగా టెస్టులు

జిల్లాలో పరిగిలో మాత్రమే టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ ఉంది. వికారాబాద్, తాండూరు ప్రాంతాల్లో ఓపెన్ ప్లేస్‌లలో టెస్ట్ నిర్వహించి లైసెన్సులు మంజూరు చేస్తున్నారు. ఇలా చేయడం ద్వారా నామమాత్రం డ్రైవింగ్ వచ్చిన వారు కూడా రోడ్లపైకి వచ్చేస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదు. జిల్లా కేంద్రంలో ఆర్టీఏ కార్యాలయం, టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ కోసం 13 ఎకరాల స్థలం అవసరమని ఆ శాఖ అధికారులు అంటున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు మూడెకరాల స్థలం చూపించి చేతులు దులుపుకున్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రెపల్లి శివారులో 160 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ శాఖ ఆర్టీఏ కార్యాలయానికి 13 ఎకరాల భూమి కేటాయించలేకపోయింది.

పలుసార్లు ప్రతిపాదనలు



వికారాబాద్‌లో డీటీఓ కార్యాలయం, టెస్టు డ్రైవింగ్ ట్రాక్ కోసం 13ఎకరాల స్థలం అవసరం. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల లోపు దూరం ఉంటే బాగుంటుంది. ఈ విషయాన్ని పలుమార్లు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఒకటి రెండు చోట్ల స్థలం చూపించారు. 13 ఎకరాలకు గాను రెండు మూడెకరాలే చూపించారు. మరోచోట కావాల్సినంత స్థలం ఉన్నా అది జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ ట్రాక్ ఏర్పాటు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. అనువైన స్థలం లేకపోవడంతోనే ప్రతిపాదనలు కూడా పంపడం లేదు.

– వెంకట్‌రెడ్డి, డీటీఓ, వికారాబాద్

వసతులు కల్పించండి

కలెక్టర్ ప్రతీక్‌జైన్

అనంతగిరి: గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతు ల కల్పనకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. శనివారం గురుకుల పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్లు ఉండేలా చూడాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు ఉండాలని అన్నారు. నిధులు ఉన్నందున మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మంచాల ఏర్పాటు చేయాలన్నారు. గదుల్లోకి గాలి, వెలుతురు వచ్చేలా కిటికీలు ఉండాలని, వాటికి జాలీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత ఫొటోలు తీసి పంపాలన్నారు. మేజర్ పనులు ఉంటే ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ బాబు శ్రీనివాస్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఆరోగ్య విషయంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైతే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం పొందాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సమస్యలు ఎదురైతే వాట్సాప్ నంబర్ 7780478817కు మెసైజ్ పంపాలని,సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకునేందుకు మా బృందం అందుబాటులో ఉండి సహాయ పడుతుందని కలెక్టర్ తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, పాల్గొన్న అధికారులు, ప్రిన్సిపాళ్లు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వంలో.. హత్యారాజకీయాలు పెరిగాయి

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్

పూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వంలో హత్యారాజకీయాలు పేట్రేగి పోయాయని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలోని మన్నేగుడలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్కేపల్లిలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని బీజేపీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ గ్రామస్తులతో కలిసి తహసీల్దార్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్‌పై హత్యాప్రయత్నం జరిగిందన్నారు. పోలీసుల సమక్షంలో గన్‌తో చంపుతామని బెదిరించడం దారుణమన్నారు. చన్గోముల్ పోలీసులు కాంగ్రెస్ నాయకులకు తొత్తుగా మారారని విమర్శించారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఐని వెంటనే సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో సినిమా సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్ పటేల్, దామగుండం సత్యానందస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, రాముయాదవ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్రనరసింహ, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా నాయకులు అనీల్, రాజు, రాఘవేందర్‌రెడ్డి, యూసుఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు

బషీరాబాద్: 'ఆవు అమ్మ వంటిది'.. అనే సామెత గోమాత గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అలాంటి తమ ఇంటి ఆవు మృతి చెందడాన్ని తట్టుకోలేక కన్నీటి పర్యంతమైన ఓ కుటుంబం గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించిన ఘటన బషీరాబాద్ మండలం మంతట్టిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన తలారి సురేశ్, శ్రీదేవి దంపతులకు పశుపోషణ అంటే ప్రాణం. ప్రస్తుతం వీరు ఐదు ఆవులు, ఎనిమిది గేదెలను సాకుతున్నారు. పదేళ్లుగా తమ ఇంటి గోమాతగా ఉంటున్న ఓ ఆవు అనారోగ్యం బారిన పడి మరణించింది. మూడు ఈతలు ఈనిన ఈ ఆవు పాలు తాగే.. తమ పిల్లలు పెరిగారని కంటతడి పెట్టుకున్న సురేశ్ దంపతులు.. గోవుపై పడి రోదించడం చూపరులను కలిచివేసింది. అనంతరం ఆవు కళేబరానికి వేడి నీళ్లతో స్నానం చేయించి, తెల్లని వస్త్రాన్ని కప్పి.. పసుపు, కుంకుమ చల్లి.. ట్రాక్టర్‌లో తీసుకెళ్లి, వ్యవసాయ పొలం వద్ద ఖననం చేశారు.





గోమాతకు అంత్యక్రియలు, ఖననం చేసిన అనంతరం దాని మట్టి ప్రతిమ పెట్టి పూజిస్తున్న రైతు కుటుంబ సభ్యులు

బైపాస్ రోడ్డు పనులు షురూ..

- పట్టణ శివారులో రెండు చోట్ల ఫ్లై ఓవర్లు
- కొడంగల్ చుట్టూ అర్ధ వలయాకారం

కొడంగల్: పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసే విధంగా రూపకల్పన చేశారు. కొడంగల్ చుట్టూ బైపాస్ నిర్మాణం అర్ధ వలయాకారంగా ఉంటుంది. రెండు చోట్ల ఫ్లై ఓవర్లు నిర్మించే అవకాశం ఉంది. కొడంగల్ నుంచి నాస్కన్ పల్లి వెళ్లే దారిలో జాతర స్థలం సమీపంలో ఒకచోట, కొడంగల్ – పరిగి జాతీయ రహదారిపై ఒకచోట ఫ్లై ఓవర్లు నిర్మిస్తారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ రోడ్డు నుంచి బైపాస్ పనులను ప్రారంభించారు. భూమి పోతున్న రైతులకు నష్టపరిహారం అందకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. తమకు పరిహారం చెల్లించిన తర్వాతే పనులను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



ఫ్లై ఓవర్ కోసం నిర్మించిన కల్వర్టు

167 ఎన్‌హెచ్‌గా నామకరణం

మహబూబ్‌నగర్ – చించోలి అంతర్రాష్ట్ర రహదారిని కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారిగా మార్చింది. 167 ఎన్‌హెచ్‌గా నామకరణం చేశారు. రోడ్డు విస్తరణ పనుల కోసం తొలి విడతలో రూ.704 కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా అధికార యంత్రాంగంలో చలనం లేదని బాధితులు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు, హైదరాబాద్ – ముంబై వెళ్లే రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూరు నుంచి కొడంగల్, తాండూరు, చించోలి మీదుగా కర్ణాటక రాష్ట్రం మన్నెకెళ్లి వరకు జాతీయ రహదారి ఏర్పాటు చేస్తారు. మన్నాకెళ్లి దగ్గర ముంబై జాతీయ రహదారితో కలుస్తుంది. మొత్తం 150 కిలోమీటర్లు పొడవు గల ఈ నేషనల్ హైవే వికారాబాద్ జిల్లాలో 45 కిలోమీటర్లు ఉంటుంది. త్వరితగతిన పనులు పూర్తి చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

క్లుప్తంగా

కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా

డ్రైవర్‌, ప్రయాణికులకు గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో

యాలాల: అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించే క్రమంలో ఓ ఆటో బోల్తా పడింది. ఈ ఘటన మండల పరిధిలోని తాండూరు–కోకట్‌ మార్గంలో సాయిబాబ ఆలయం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ శంకర్‌ తెలిపిన ప్రకారం.. తొప్పర్లగడ్డ తండాకు చెందిన హన్మంతు తన ఆటోలో నలుగురు ప్రయాణికులతో తాండూరు నుంచి ముద్దాయిపేటకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఆలయ సమీపంలో ఆటోకు ఎదురుగా కుక్క రావడంతో డ్రైవర్‌ దాన్ని తప్పించేందుకు యత్నించాడు. దీంతో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కుక్క మృత్యువాతపడింది. డ్రైవర్‌ హన్మంత్‌కు తీవ్రగాయాలవ్వగా ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రుడు జయప్ప కుమారుడు ప్రకాశ్‌ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం



పరిగి: పరిగి బస్టాండ్‌ సమీపంలో శనివారం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పట్టణ కేంద్రంలో రోడ్లపై తిరుగుతున్న ఓ వ్యక్తి బస్టాండ్‌ ఆవరణలోని ఏటీఎం వద్ద పడిపోయాడు. మృతదేహం నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు.

డెంగీతో బాలుడి మృతి



గౌతమ్‌ (ఫైల్‌)

శంకర్‌పల్లి: డెంగీ జ్వరంతో బాధపడుతున్న బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన శంకర్‌పల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని టంగుటూర్‌ గ్రామానికి చెందిన మహేశ్‌, సంధ్య దంపతుల కుమారుడు గౌతమ్‌(9) శంకర్‌పల్లిలోని ప్రైవేట్‌ పాఠశాలలో చదువుకుంటున్నాడు. బాలుడు ఐదు రోజులుగా డెంగీతో బాధపడుతుండగా స్థానిక ప్రైవేట్‌ ఆస్పత్రిలో చికిత్స అందించారు. శుక్రవారం సాయంత్రం వరకు ఆరోగ్యం నిలకడగానే ఉన్నా ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా పరిస్థితి విషమించింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు.

కుర్మిద్ద పాఠశాల వంట గదిలో చోరీ

యాచారం: మండల పరిధిలోని కుర్మిద్ద ఉన్నత పాఠశాల వంట గదిలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. రోజు మాదిరిగానే శనివారం వంట సిబ్బంది వంట గదికి వెళ్లారు. అక్కడ తాళం పగులగొట్టడాన్ని వారు గమనించారు. ఈ ఘటనలో వంట గదిలోని భోజన సామగ్రిని తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ విషయాన్ని సిబ్బందితో పాటు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తండ్రిపై 70.. కొడుకుపై 42 కేసులు!

- శికారీ గ్యాంగ్‌కు చెందిన ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు
- పుణెలో చిక్కిన తండ్రీకొడుకులు
- ఏడు తులాల బంగారం స్వాధీనం
- పరిగిలో చోరీ కేసును ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి



పరిగిలో సంచరిస్తున్న దొంగలు(సీసీ ఫుటేజీ)

అనంతగిరి: తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలో చోరీలకు పాల్పడుతున్న శికారీ గ్యాంగ్‌కు చెందిన ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పరిగి టీచర్స్‌ కాలనీలోని తాళం వేసి ఉన్న ఐదిళ్లలో చోరీ జరిగినట్లు జూన్‌ 30న ఫిర్యాదు అందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మద్యం తాగి రెక్కీ

ఏపీలోని గుంతకల్లుకు చెందిన శికారీ గ్యాంగ్‌ సభ్యులు రైలులో గుంతకల్లు నుంచి యాద్గిర్‌ చేరుకున్నారు. అక్కడి నుండి 29న ఉదయం బస్సులో పరిగికి చేరుకున్నారు. అనంతరం భోజనం చేసి.. మధ్యాహ్నం 2 గంటలకు కల్కి సినిమా చూశారు. ఆ తర్వాత మరోసారి అన్నం తిని సాయంత్రం 6 గంటల కల్కి ఫస్ట్‌ షో చూశారు. 9 గంటలకు థియేటర్‌ నుంచి బయటకు వచ్చి మద్యం తాగారు. అనంతరం రెక్కీ నిర్వహించి తాళాలు వేసి ఉన్న ఐదు ఇళ్లను గుర్తించారు. అర్ధరాత్రి తర్వాత వెంట తెచ్చుకున్న చైన్‌పానా, స్క్రూ డ్రైవర్‌, ఇతర పనిముట్లతో తాళాలు విరగొట్టి చోరీకి పాల్పడ్డారు. మూడు ఇళ్లలో ఏమీ దొరక్కపోగా ఒక ఇంట్లో 12 తులాల బంగారం, రూ.1.20 లక్షల నగదు, మరో ఇంట్లో 3.3 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. ఉదయాన్నే చోరీ విషయాన్ని గుర్తించిన బాధితులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ టీవీ ఫుటేజీలు, క్లూస్‌టీం సేకరించిన ఆధారాలతో చోరీకి పాల్పడింది శికారీ గ్యాంగేనని నిర్ధారణకు వచ్చారు.

చోరీ అనంతరం పుణెకు

చోరీ అనంతరం ముగ్గురు దుండగులు గుంతకల్లు చేరుకున్నారు. జులై 29న అక్కడకు వెళ్లిన పోలీసులు ఒకరిని పట్టుకుని వివరాలు ఆరా తీయగా మిగిలిన ఇద్దరు పూణె పారిపోయినట్లు తేలింది. వీరిని పట్టుకునేందుకు నియమించిన ప్రత్యేక బృందం పుణెలో ఇద్దరిని అరెస్టు చేసి తీసుకువచ్చింది. శనివారం వికారాబాద్‌ కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం రిమాండ్‌కు తరలించారు. శికారీ గ్యాంగ్‌కు చెందిన ఏ-1 పెద్ద సర్దార్‌ అలియాస్‌ రాజు, ఏ-2 శికారి మద్దిలేటి అలియాస్‌ మాధన్న అలియాస్‌ శికారి ముక్కల్‌ కాగా, ఏ-3. చిన్నసర్దార్‌ అలియాస్‌ గబ్బర్‌సింగ్‌గా కేసు నమోదైనట్లు ఎస్పీ వెల్లడించారు.

దొంగల్లో తండ్రీకొడుకులు.

అరెస్టయిన వారిలో ఎ-1, ఏ-2లు స్వయానా తండ్రీకొడుకులు. పూణెలో దొరికిన వీరిని విచారించగా కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని పలు చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకొన్నారు. సీసీ టీవీ, ఫింగర్‌ ప్రింట్‌, పోలీస్‌ బ్యూరో రికార్డులను పరిశీలించగా పెద్ద సర్దార్‌పై 70కి పైగా కేసులు, శికారి మద్దిలేటిపై 42కు పైగా కేసులున్నాయని తేలింది. నిందితులు ముగ్గురినీ అరెస్టు చేసి, వీరి వద్ద దొరికి ఏడు తులాల బంగారాన్ని సీజ్‌ చేశారు. మిగిలిన బంగారాన్ని కొనుగోలు చేసిన.. గుంతకల్‌కు చెందిన శికారి ఆది, పూణెకు చెందిన కంసార్‌ రాంచందర్‌ చవాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

అనుమానితులతో జాగ్రత్త

గ్రామాలు, పట్టణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. వాణిజ్య సముదాయాలు, నివాస గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేసును ఛేదించిన సీసీఎస్‌ ఇన్‌స్పెక్టర్‌ బల్వంతయ్య, పరిగి సీఐ శ్రీనివాస్‌, ఎస్‌ఐ సంతోష్‌కుమార్‌, హెడ్‌ కానిస్టేబుళ్లు జయవర్ధన్‌, చెన్నయ్యగౌడ్‌, గోవిందప్ప, కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, అంజప్ప, సత్తయ్య, రాజు, రాఘవేందర్‌రెడ్డి, రామకృష్ణ, డబ్ల్యూపీసీ గాయత్రికి రివార్డులు అందజేశారు.

రైతులను మోసం చేస్తున్న నిందితుడికి రిమాండ్‌



అమాయక రైతులే టార్గెట్‌గా దోపిడీకి పాల్పడుతున్న అంతర్‌ జిల్లా నేరస్తుడిని అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2023 సెప్టెంబర్‌ 11న కరణ్‌కోట్‌ పోలీస్‌స్టేషన్‌లో, ఈ ఏడాది ఆగస్టు 12న బషీరాబాద్‌ పోలీస్‌స్టేషన్‌లో దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందాయి. కేసు విచారణలో భాగంగా సీసీ టీవీలు పరిశీలించి కొడంగల్‌ మండలానికి చెందిన అడవిమీది నర్సింలును అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ మేరకు నర్సింలు ఈ రెండు కేసులతో పాటుగా కోస్గి ఠాణా పరిధిలోనూ నేరం చేసినట్లు ఒప్పుకొన్నడాన్నారు.

మద్యం తాగించి..

2023 సెప్టెంబర్‌ 11న ఓ వ్యక్తి ముత్తూట్‌ ఫైనాన్స్‌లో కుదువ పెట్టిన రెండు తులాల బంగారు నాణెం విడిపించుకుని స్వగ్రామానికి వెళ్తున్నాడు. గమనించిన నర్సింలు మార్గమధ్యలో గౌతాపూర్‌ చౌరస్తా వద్ద బాధితుడిని పరిచయం చేసుకుని చిట్టి ఘనాపూర్‌ వెళ్తున్నా అని చెప్పి బైక్‌ ఎక్కించుకున్నాడు. కొంత దూరం వెళ్లాక బైక్‌ మద్యం సేవించారు. ఇక్కడే ఉండు మరింత మద్యం తీసుకువస్తానని నమ్మబలికాడు. బంగారం జాగ్రత్తగా పెట్టుకో అని అక్కడి నుంచి ఉడాయించాడు.

క్రాప్‌లోన్‌కు ఎసరు

ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేసిన తర్వాత ఈ నెల 12న బషీరాబాద్‌ మండలానికి చెందిన ఓ రైతు మండల కేంద్రంలోని డీసీబీ బ్యాంక్‌లో క్రాప్‌లోని తీసుకున్నాడు. స్థానికంగా ఉన్న ఓ మిర్చి బండి వద్ద బజ్జీలు తింటుండగా అక్కడి వెళ్లి నర్సింలు రైతును పరిచయం చేసుకున్నాడు. పర్వత్‌పల్లికి వెళ్తున్నా అంటూ బైక్‌పై ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో బైక్‌ ఆపి మద్యం సేవించారు. రైతు వద్ద ఉన్న రూ.35వేలు బైక్‌ ట్యాంక్‌ కవర్లో పెట్టుకున్నాడు. పెట్రోల్‌ పోయించుకుని వస్తానని నమ్మించి అక్కడి నుంచి పరారయ్యాడు.

ఎద్ల బేరం

ఈ నెల 11న ఓ రైతు ఎద్లను కొనుగోలు చేసేందుకు కోస్గి మార్కెట్‌కు వచ్చాడు. గమనించిన నర్సింలు మార్కెట్‌లో కట్టేసిన ఓ ఎద్ల జతను చూపి ఇవి నావేనని కొనుక్కో అన్నాడు. రూ.60వేలకు ఎద్లను విక్రయించాడు. అనంతరం ఎద్లను తీసుకెళ్లేందుకు వాహనం మాట్లాడుకొస్తానని చెప్పి అక్కడి నుంచి జారుకున్నాడు. నిందితుడిని అరెస్ట్‌ చేసిన పోలీసులు మూడు కేసుల్లో కలిపి రెండు తులాల బంగారం, రూ.95వేల నగదు, బైక్‌ సీజ్‌ చేశారు. కేసును ఛేదించిన సీసీఎస్‌ సీఐ బలవంతయ్య, కరణ్‌కోట్‌ సీఐ అశోక్‌, ఎస్‌ఐ విఠల్‌రెడ్డి, హెడ్‌ కానిస్టేబుల్స్‌ చెన్నయ్యగౌడ్‌, గోవిందప్ప, కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, అంజప్ప, సత్తయ్య, రాఘవేందర్‌రెడ్డి, రామకృష్ణలకు రివార్డులు ప్రకటించారు.

‘భారతి’ అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణం వేగం

సంస్థ టెక్నికల్‌ ఇంజినీర్‌ సామ్రాట్‌



తాపీమేస్త్రీలకు ప్రమాదబీమా బాండ్లను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

కుల్కచర్ల: భారతి అల్ట్రాఫాస్ట్‌ సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ అత్యంత వేగవంతంగా పూర్తవుతుందని సంస్థ టెక్నికల్‌ ఇంజినీర్‌ సామ్రాట్‌ అన్నారు. శనివారం ఆయన చౌడాపూర్‌ మండల కేంద్రంలో శ్రీనివాస ఏజెన్సీ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆల్ట్రాఫాస్ట్‌తో ఇంటి స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు సరైన ఎంపికన్నారు. ఈ సిమెంట్‌ ఉపయోగించే సమయంలో సంస్థ ఇంజినీర్లు నిర్మాణ స్థలం వద్దకే వచ్చి సాంకేతిక సలహాలు అంజేస్తారన్నారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది తాపీ మేస్త్రీలకు రూ.లక్షల ప్రమాద బీమా బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్స్‌ డీలర్‌ వెంకటేశ్‌, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన ఏఎంసీ డైరెక్టర్‌



యాలాల: అసెంబ్లీ స్పీకర్‌ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను తాండూరు ఏఎంసీ డైరెక్టర్‌ మేకల రాజు శనివారం నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్‌ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గిడ్డంగుల నిర్మాణం, సౌకర్యాలు, వసతులు కల్పించాలని స్పీకర్‌ను కోరినట్లు రాజు తెలిపారు.

ఎస్‌ఐపై అట్రాసిటీ పెట్టాలి

- లేదంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తాం
- ఎమ్మార్పీఎస్‌ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌ మాదిగ



కళావతిని పరామర్శిస్తున్న ఎమ్మార్పీఎస్‌ నాయకులు

బషీరాబాద్‌: దళిత మహిళ కళావతిని చిత్రహింసలకు గురిచేసిన బషీరాబాద్‌ ఎస్‌ఐ రమేష్‌కుమార్‌ను వెంటనే సస్పెండ్‌ చేయాలని.. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్‌ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌ మాదిగ హెచ్చరించారు. శనివారం నవల్గాలోని కళావతి ఇంటికి వెళ్లిన సంఘం నేతలు ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొడుకు జాడ కోసం తల్లిని చిత్ర హింసలు పెట్టిన ఎస్‌ఐ రమేశ్‌ను సస్పెండ్‌ చేయంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్‌ చేశారు. ఆమెకు న్యాయం చేసేంత వరకు ఎమ్మార్పీఎస్‌ అండగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని మానవహక్కుల సంఘానికి, పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్‌ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవీణ్‌ మాదిగ, జిల్లా కార్యదర్శి ఆర్‌ అంజి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప మాదిగ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన సోషల్‌ ఆడిట్‌

- ‘ఉపాధి’ పనుల్లో అవకతవకలు
- రూ.లక్ష జరిమానా



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్‌

బంట్వారం: కోట్‌పల్లి మండలంలో 2023–24 సంవత్సరానికి సంబంధించి రూ.6.95 కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సోషల్‌ ఆడిట్‌ ముగిసిందని డీఆర్డీఓ శ్రీనివాస్‌ అన్నారు. శనివారం ఆయన మండల పరిషత్‌ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏడాది కాలంలో చేపట్టిన పనులు, ఖర్చు చేసిన డబ్బుకు సంబంధించి ఆడిటర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జాబ్‌ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉపాధి హామీ కల్పిస్తున్నామన్నారు. కూలీలకు సకాలంలో డబ్బు అందజేయాలని ఈజీఎస్‌ సిబ్బందికి సూచించారు. చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగినట్లు తేలడంతో రూ.లక్షల జరిమానా విధించారు. సోషల్‌ ఆడిటర్లు గ్రామాల వారీగా నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్‌ రాములు, మేనేజర్‌ భార్గవి, ఇన్‌చార్జి ఎంపీడీఓ దానియర్‌, ఏపీఓ ఎలిశా, ఎస్‌ఆర్పీ రమేశ్‌, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ముఠా గుట్టు రట్టు!

- 3.8 కేజీల హ్యాష్‌ ఆయిల్‌ స్వాధీనం
- ముగ్గురు అరెస్టు



హ్యాష్‌ ఆయిల్‌ విక్రయిస్తున్న ముఠాను మీడియాకు చూపుతున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్‌: తక్కువ ధరకు హ్యాష్‌ ఆయిల్‌ తీసుకొచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను ఆదిబట్ల, మహేశ్వరం జోన్‌ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా, కింతలి వల్లాపురం గ్రామం, మాడుగుళ్ల మండలానికి చెందిన తాళ్లపురెడ్డి సుధీర్‌(23), తాళ్లపురెడ్డి దేముళ్ల (26), రవికమతం మండలానికి చెందిన కేశంశెట్టి శంకర్‌రావు(26)లు కొంత కాలంగా సులువుగా డబ్బు సంపాదించేందుకు మాదక ద్రవ్యాల వ్యాపారంలోకి దిగారు. ఆంధ్రప్రదేశ్‌ నుంచి హ్యాష్‌ ఆయిల్‌ను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించాలని భావించారు. ఒడిశాకు చెందిన శ్రీను అలియాస్‌ శ్రీనివాస్‌ సుధీర్‌కు పరిచయస్తుడు. గంజాయి విక్రయం ద్వారా చాలా డబ్బు సంపాదించొచ్చని తెలపడంతో అక్రమ వ్యాపారంలోకి దిగాలని చూశారు. తాళ్లపురెడ్డి సుధీర్‌, కేశంశెట్టి శంకర్‌రావులు అనకాపల్లిలోని అల్లంచెట్టు హిల్స్‌ నుంచి కొనుగోలు చేశారు. అక్కడి నుంచి హైదరాబాద్‌ ఔటర్‌రింగ్‌రోడ్డుకు చేరుకున్నారు. ఆ తర్వాత బొంగ్లూర్‌ వద్దకు రాగానే ఆటోలో ఎక్కి అవసరమైన వారికి విక్రయించేవారు. టీసీఎస్‌ సమీపంలో హ్యాష్‌ ఆయిల్‌ విక్రయిస్తున్నారని సమాచారంతో ఎస్‌ఓటీ పోలీసులు ఆదిబట్ల పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద 3.8 కేజీల హ్యాష్‌ ఆయిల్‌, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.31లక్షలు ఉంటుందని తెలిపారు. శనివారం వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.

రేపు ‘వృక్షాబంధన్‌’

కద్తాల్‌: సీజీఆర్‌ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19న వృక్షాబంధన్‌ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కకు గాని, చెట్టుకు గానీ రాఖీ కట్టాలని సూచించారు. ‘నేను నీకు రక్ష .. మనమిద్దరం ప్రకృతి మాత కు రక్ష’ అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను సోషల్‌ మీడియాలో ‘సీజీఆర్‌ వృక్షాబంధన్‌’ పేరుతో షేర్‌ చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, కార్యాలయాల వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



బాలురకు రాఖీలు కడుతున్న బాలికలు

సర్కారు బడుల్లో ‘రాఖీ’



హెచ్‌ఎంకు రాఖీ కడుతున్న ఉపాధ్యాయినులు

బొంరాస్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లో రాఖీ పండుగను శనివారం సంబురంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌, రేగడిమైలారం తదితర ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు బాలురకు, ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి సోదరభావం చాటుకున్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హరిలాల్‌, శంకరయ్య, మల్లేశం, ఉపాధ్యాయులు బాకారం చంద్రశేఖర్‌, మల్లయ్య, వెంకటయ్య, అనిల్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

మాకెందుకు కరెంటు ఉండదు.?

విద్యుత్‌ సరఫరా నిలిపివేతలపై అధికార పార్టీ నేతల నిలదీత

- సబ్‌స్టేషన్‌ను ముట్టించిన కాంగ్రెస్‌ నాయకులు
- సమస్యను పరిష్కరిస్తామని ఏడీఏ హామీ



ధారూరు విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ వద్ద సిబ్బందిని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

ధారూరు: ఓ వైపు ప్రభుత్వం కరెంట్‌ కోతలు లేవని చెబుతుంటే.. ధారూరు సబ్‌స్టేషన్‌ను అధికార పార్టీకి చెందిన నేతలు ముట్టడించి అధికారులను నిలదీశారు. మండల కేంద్రంలో రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నారు. దీంతో ప్రజలు సమస్యను స్థానిక కాంగ్రెస్‌ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. నాగసముందర్‌, మున్నూరుసోమారం, నాగారం, మోమిన్‌కలాన్‌ సబ్‌ స్టేషన్ల పరిధిలో విద్యుత్‌ సరఫరా అవుతుండగా ధారూరులో ఎందుకు పోతుందని ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, లైన్‌మెన్‌, లైన్‌ ఇన్స్‌పెక్టర్‌, సిబ్బందిని నిలదీశారు. శనివారం ఉదయం 6:30 గంటల నుంచి 9:30 గంటల వరకు విద్యుత్‌ ఎందుకు నిలిపివేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాండూర్‌ నుంచి సప్లై నిలిచిపోయిందని ఏఈ సమాధానం చెప్పారు. ధారూరుకు మాత్రమే ఎందుకు లేదని ప్రశ్నించడంతో సమాధానం లేక మౌనం వహించారు. ఇష్టానుసారంగా సరఫరా నిలిపేసి ప్రజల్లో ప్రభుత్వాన్ని ఎందుకు బదనాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో వారు వికారాబాద్‌ విద్యుత్‌ ఏడీఏతో మాట్లాడారు. ధారూరు మండల విద్యుత్‌ అధికారి, సిబ్బంది పనితీరు సరిగా లేదని ఏ ఒక్కరూ విధుల్లో సరిగా ఉండడం లేదని ఫిర్యాదు చేశారు. తీరు మార్చుకోకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని.. స్పీకర్‌తో రివ్యూ మీటింగ్‌ పెట్టిస్తామని హెచ్చరించారు. సోమవారం వచ్చి సమస్యను పరిష్కరిస్తానని ఏడీఏ చెప్పడంతో వారు శాంతించి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

జీవితంపై విరక్తి చెంది..

నీటి సంపులో దూకి మహిళ ఆత్మహత్య

షాద్‌నగర్‌రూరల్‌: జీవితంపై విరక్తి చెందిన ఓ మహిళ నీటి సంపులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన ఫరూఖ్‌నగర్‌ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో శనివారం వెలుగుజూసింది. ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపిన ప్రకారం.. ఎలికట్ట గ్రామానికి చెందిన నక్కపెద్ద యాదయ్య, మాణెమ్మ(58) దంపతులు. భర్త అనారోగ్యానికి గురవ్వడంతో ఆమెపై పనిభారం పడింది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె శుక్రవారం మధ్యాహ్నం ఓ వెంచర్‌లోని సంపులో దూకి ఆత్మహత్య చేసుకుంది. భార్య కనిపించకపోవడంతో భర్త గ్రామంలో తెలిసిన వారి ఇళ్లలో వెతికినా, బంధువులకు ఫోన్‌ చేసినా ఆచూకీ లభించలేదు. దీంతో రాత్రంతా గ్రామ శివారులోని పొలాల్లో వెతుకుతుండగా సంపు సమీపంలో మాణెమ్మ, టవల్‌, చెప్పులు కనిపించాయి. ఈ విషయాన్ని పోలీసులుకు తెలిపారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.